అరెస్టులతో బీఆర్ఎస్‌ను ఆపలేరు

● మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

అమరచింత, మార్చి 16 : ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేసినంత మాత్రనా లోకసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరని మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. అమరచింత బీఆర్ఎస్ నాయకులు నాగభూషణంగౌడ్ తల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ అత్త కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి ఆమె పార్థివదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఢిల్లీలిక్కర్ కేసు కోర్టులో నడుస్తుండగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అన్నారు. బీఆర్ఎస్ పార్టీని రాజకీయంగా ఎదుర్కొనలేకనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా అరెస్టులు చేయిస్తుందన్నారు.

నల్లబ్యాడ్జీలతో బీఆర్ఎస్ నేతల నిరసన

నల్ల బ్యాడ్జీలతోని రసనతె లుపుతున్నబీఆ ర్ఎస్ర్శేణులు

కొత్తకోట, మార్చి 16 : ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని జెడ్పీవైస్ చైర్మన్ వామన్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అని చూడకుండా కేంద్ర ప్రభుత్వం ఈడీ అధికారులతో దాడులు చేయించి అరెస్టు చేసి రాత్రికి రాత్రే ఢిల్లీకి తరలించారన్నారు. కేంద్రం సొంత దర్యాప్తు అయిన ఈడీతో ఎంతో మందిని భయాందోళనలకు గురి చేసి జైలులో పెట్టించిందని, అలాంటిదే అక్రమ మద్యం కేసులో కవిత పేరు చేర్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, బాబురెడ్డి, ఆకుల శ్రీను, ప్రశాంత్, బాలకృష్ణారెడ్డి, భాస్కర్, ఖాజామైనుద్దీన్, రాములుయాదవ్, గుంత మల్లేశ్, తిరుపతయ్య, కిరణ్, వికాస్, మహేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్యాంకుమార్, నాగన్న సాగర్,రా జు, చింటు, వహీద్ పాల్గొన్నారు.

గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లో..

గోపాల్‌పేట, మార్చి 16 : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టుపై నిరసనగా శనివారం ఉమ్మడి మండలంలోని బీఆర్ఎస్ శ్రేణులు మండలకేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ హర్యానాయక్, కోఆప్షన్ సభ్యులు ఎండీ మతీన్, నాయకులు బాల్‌రాజు, రాజేశ్, నాగరాజు, సురేందర్, రవి, మణ్యెం, రాజు, కాశీనాథ్, రాంబాబు, లచ్చగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

లెప్రసీ సర్వేను పరిశీలించిన స్టేట్‌మానిటరింగ్ అధికారి

ఎర్రవల్లి చౌరస్తా, మార్చి16: మండలంలోని కొండేరులో నిర్వహిస్తున్న లెప్రసీవ్యాధి సర్వేను శనివారం ఎల్‌ప్‌డీసీ స్టేట్ మానిటరింగ్ అధికారి డాక్టర్ జరీనా బాను పరిశీలించారు. ఈ సర్వేలో భాగంగా అనుమానిత కేసులను పరీక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ జరీనా బాను మాట్లాడుతూ లెప్రసీవ్యాధి సర్వే ఈనెల11వ తేదీ నుంచి ప్రారంభమైనదని, 24వ తేదీవరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సర్వేలో భాగంగా వైద్యసిబ్బంది ఇంటింటికీ వచ్చి పరీక్షలు చేస్తారని, శరీరంపై తెల్లని మచ్చలు, మొద్దుబారిన మచ్చలు ఉంటే వెంటనే వైద్యసిబ్బందిని కలిసి వైద్యం చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రజలు నిర్లక్ష్యం చేస్తే బ్యాక్టీరియా నరాలపై ప్రభావం చూపించడంతో అంగవైకల్యం వచ్చే ప్రమాదం ఉందని సూచించారు. ప్రజలకు ఎటువంటి అనుమానం ఉన్నా వైద్యసిబ్బందిని సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో పారామెడికల్ అధికారి ప్రేమ్‌సాగర్, డీపీఎం హనమంతరావు, శంకరయ్యశెట్టి, నోడల్ అధికారి రమేశ్‌బాబు, ఏఎన్ఎం నర్మద, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు

వనపర్తి, మార్చి 16 : ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా అందించే విధంగా చూడాలని జెడ్పీ సీఈవో యాదయ్య, జెడ్పీటీసీ కాట్రావత్ లక్ష్మీ పేర్కొన్నారు. జిల్లా కార్యాలయంలోని జెడ్పీ సీఈవో చాంబర్‌లో శనివారం 6వ స్థాయీ సంఘం సమావేశం నిర్వహించగా పాన్‌గల్ జెడ్పీటీసీ లక్ష్మి అధ్యక్షత వహించారు. సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి బీసీ సంక్షేమ శాఖ, గిరిజన అభివృద్ధి, మైనార్టీ సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులందరికీ అందేవిధంగా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు మునిరుద్దీన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

WANTED TEACHING & NON-TEACHING STAFF

Wanted Senior & Junior Lecturers to teach (Inter + EAPCET + NEET + Jee mains) for the following subjects specified. Salary is negotiable for the experienced and deserving candidates.

Subject	No.of posts	Subject	No. of posts	Non - Teaching staff
English	02	Physics	03	Tutors - 04
Telugu	01	Chemistry	03	Male wardens - 04
Sanskrit	01	Botany	01	Female wardens - 04
Maths	04	Zoology	01	Compter Operator- 01
Commerce	01	Economics	01	
		Civics	01	

Send your resume to the Principal or email: cvraman96@gmail.com or Whatsapp : 9010657875, 8686002333 on or before 25-03-2024.

C V RAMAN JUNIOR COLLEGE WANAPARTHY

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బుల ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

జోగుళాంబ గద్వాల జిల్లాకేంద్రంలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కవిత అరెస్ట్ అప్రజాస్వామికం

● కేసీఆర్‌ను నైతికంగా ఎదుర్కోలేక దుశ్చర్యలకు పాల్పడుతున్న బీజేపీ ● గద్వాలలో నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ నాయకులు

గద్వాల, మార్చి 16 : ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కారు కేసీఆర్‌ను నైతికంగా ఎదుర్కొనలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోవింద్, జములమ్మ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ సతీశ్‌కుమార్ ఆరోపించారు. ఎమ్మెల్సీ కవితను ఈడీ అక్రమ అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని పాతబస్టాండ్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కవితను పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ప్రభుత్వం ఈడీ అధికారులతో అక్రమ అరెస్ట్ చేయిస్తుందని ఆరోపించారు. కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తీసుకెళ్లడం అప్రజాస్వామికమన్నారు. కవితను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. మాకు కొట్లాటలు కొత్త కాదని తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కొట్లాటలు చేసి తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. తెలంగాణ ఆడపడుచుకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్‌ను ఎదుర్కొనే దమ్ములేక నిన్న ఈడీ వచ్చిన తర్వాత మోదీ వచ్చి తెలంగాణను దోచుకోవడానికి సిద్ధపడుతున్నాడని, మీ పప్పులు ఇక్కడ ఉడకవని అది గుజరాత్‌కే పరిమితమని విమర్శించారు. గుజరాత్‌కు చెందిన ఎంతో మంది మీ స్నేహితులు వేల కోట్లతో ఉడాయించినా పట్టించుకోని మీరు మాపై ప్రతాపం చూపుతున్నారని న్యాయ పద్ధతిలో తెలంగాణ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నరహరిగౌడ్, నరహరి శ్రీనివాసులు, మహేశ్, శ్రీమన్నారాయణ బీఆర్ఎస్ నాయకులు కురుమన్న, నర్సింహారెడ్డి, నాగులుయాదవ్, ధర్మనాయుడు కుమ్మరిరాము, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ మహిళాలోకానికిఅవ మానకరం

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

వనపర్తి, మార్చి 16 : ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్ట్ చేయడం తెలంగాణ మహిళా సమాజాన్ని అవమాన పర్చడమేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పలుస రమేష్‌గౌడ్ అధ్యక్షతన శనివారం చేపట్టిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, బీఆర్ఎస్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్‌ను ఎదుర్కొనలేక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో కుమ్మక్కై అక్రమంగా కవిత అరెస్టుతో రాజకీయంగా బలహీన పర్చాలని చూస్తున్నారన్నారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ ఉన్నా బేఖాతర్ చేస్తూ అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఒక మహిళ అని కూడా చూడకుండా కోర్టుకు వెళ్లే అవకాశం ఇవ్వకుండా అరెస్టు చేయడం తగదని వెంటనే బేషరతుగా ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కవిత అరెస్టు ఒక తెలంగాణనే కాదు యావత్తు దేశం నిరసన వ్యక్తం చేస్తుందన్నారు. అనంతరం కేంద్రం దిష్టి బొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పుట్టపాక మహేశ్, నాగన్నయాదవ్, బండారు కృష్ణ, రవి, నాయకులు తిరుమల్ , శరవంద, రహీమ్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, అరుణయాదవ్, నర్సింహ, సయ్యద్, జమీల్, బాలునాయుడు, జోహెబ్, మహేశ్వర్‌రెడ్డి, సురేశ్, శంకర్, రామస్వామి, శ్రీను పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో ..

పెబ్బేరు, మార్చి 16: ఎమ్మెల్సీ కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం పెబ్బేరులో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేశాయి. సుభాశ్ చౌరస్తాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ మాట్లాడుతూ కవిత అరెస్టు అప్రజాస్వామికమన్నారు. బీఆర్ఎప్ మండల అధ్యక్షుడు వనం రాములు, పట్టణాధ్యక్షుడు దిలీప్‌రెడ్డి మాట్లాడుతూ కవితను తక్షణమే విడుదల చేయాలని, అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధు, విశ్వరూపం, మేకల ఎల్లయ్య, పాతపల్లి గోవిందు, నాగరాములు, యాదగిరి, సహదేవుడు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెబ్బేరులో నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలి

● జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మార్చి 16 : పార్లమెంట్ ఎన్నికల విధులు ప్రతి ఒక్కరూ సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం నియమించిన నోడల్ అధికారులతో కలెక్టరేట్‌లో శనివారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నోడల్ అధికారులందరూ వారికి కేటాయించిన ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ బూత్‌ల వద్ద అవసరమైన ర్యాంపులను ఇతర సదుపాయాలను కల్పించేందుకు ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మొదటి ర్యాండమైజేషన్ తర్వాత పీవో, ఏపీవోలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల సామగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. బ్యాలెట్ పేపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై సంబంధిత నోడల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సందర్భంగా వచ్చే ఫిర్యాదులు వెంటనే పరిష్కరించడం, సీ విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎన్నికల నిర్వహణ నోడల్ అధికారులు, ఎలక్షన్ సూపరింటెండెంట్ నరేశ్ పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని సాధించాలి

వచ్చే రెండేండ్లకు అనుగుణంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలు సాధించేందుకు సిద్ధం కావాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులతో హరితహారంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే 2025-26 రెండేండ్లకు గానూ హరితహారంలో 17.50లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించారు. రాబోవు వానకాలంలో వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఖాళీ స్థలాలు, చెరువు కట్టలు, రోడ్ల వెంట అవెన్యూ ప్లాంటేషన్ తదితర ప్రాంతాల్లో మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని కలెక్టర్ సూచించారు. అవసరాలకు అనుగుణంగా నర్సరీల్లో అవసరమైన మొక్కలు పెంచాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి నవీన్‌రెడ్డి, డీఆర్‌డీవో నర్సింగరావు, వ్యవసాయశాఖ అధికారి గోవింద్‌నాయక్, అధికారులు అక్బర్, శంకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

అదనపు ఎస్పీగా గుణశేఖర్

గద్వాల అర్బన్, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో జోగుళాంబ గద్వాల జిల్లా అదనపు ఎస్పీగా కె.గుణశేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ అదనపు ఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న రవి వరంగల్ జిల్లాకు బదిలీ అయ్యారు. గ్రూప్-1లో 2010 బ్యాచ్‌లో డీఎస్పీగా ఎంపికైన గుణశేఖర్ వివిధ ప్రాంతాలలో విధులు నిర్వర్తించి అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది హైదరాబాద్‌లోని సీఐడీ సైబర్ క్రైం విభాగంలో విధులు నిర్వర్తిస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు.

ఈతకు వెళ్లి బాలుడు మృతి

అయిజ, మార్చి 16: స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లిన బాలుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిన ఘటన మూగోనిపల్లిలో చోటుచేసుకున్నది. గ్రామస్తులు, కుటుంబ సభ్యుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మిర్జాపురం ఆంజనేయులు, సరోజమ్మ దంపతుల చిన్నకుమారుడు నరేశ్ (11) భూంపురంలోని జెడ్పీహెచ్ఎస్‌లో ఆరో తరగతి చదువుతున్నాడు. ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో శనివారం స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని వ్యవసాయ బావికి ఈతకు వెళ్లాడు. బావిలో దూకడంతో తలకు బలమైన గాయమై ప్రాణాలు కోల్పోయాడు. స్నేహితులు వెంటనే గ్రామస్తులకు తెలపడంతో బాలుడి మృతదేహాన్ని బయటకు తీసి ఇంటికి తరలించారు. తల్లిదండ్రులకు ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు ఉన్నారు. పెద్ద అమ్మాయికి పెళ్లి చేయాలని సిద్ధమవుతున్న వేళ బాలుడు మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు శోక సంద్రంలో మునిగారు.

పాముకాటుకు బాలిక మృతి

ధరూరు, మార్చి 16 : పాము కాటుకు బాలిక మృతి చెందిన ఘటన మండలంలోని గ్రామంలో చోటు చేసుకున్నది. ఏఎస్సై వెంకట్రాములు కథనం మేరకు మండలంలోని పెద్దపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి 9గంటల సమయంలో శివనందిని(13)అనే బాలిక ఇంటి ఎదుట అరుగుపై పడుకొని ఉండగా పాము కాటుకు గురైంది. దీంతో తల్లిదండ్రులు వెంకటనర్సమ్మ, భగవంతులు బాలికను గద్వాల దవాఖానకు తరలించగా అదేరోజు రాత్రి 10గంటలకు మృతి చెందింది. దీనిపై శనివారం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై తెలిపారు.

పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

● వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, మార్చి16(నమస్తే తెలంగాణ): వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెరిగే విధంగా అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేశ్‌తో కలిసి కలెక్టర్ పార్లమెంట్ ఎన్నికల మీడియా సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల నియమావళి అమలులో ఉందని, దీనికి లోబడి ఎన్నికల కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఏప్రిల్ 18న తెలంగాణలో ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని, మే 13న పోలింగ్ ఉంటుందని కలెక్టర్ చెప్పారు. ఆయా రాజకీయపార్టీల నాయకులు నిబంధనలకు లోబడి ఎన్నికల ప్రచారం నిర్వహించాలన్నారు. నిబంధనలకు అతిక్రమిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేస్తున్నామని, అన్ని రకాల ఎన్నికల సమాచారం ఇక్కడ అందుబాటులో ఉంటుందన్నారు. ఇంకా ఫిర్యాదుల కోసం 1950 టోల్ ఫ్రీ నెంబర్‌తోపాటు సీ విజిల్ యాప్, కేవైసీ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ప్రజా ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేశామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో మొత్తం 296పోలింగ్ స్టేషన్లున్నాయన్నారు. వీటిలో తాగు నీరు, కరెంట్, మూడు చక్రాల కుర్చీలు, ఫ్యాన్లు అన్ని వసతులు ఉన్నాయని, నియోజకవర్గంలో ఇప్పటివరకు 2,72,659మంది ఓటర్లున్నారని, వీటిలో పురుషులు 1,35,367, మహిళలు 1,37,282మంది ఉన్నారని కలెక్టర్ తెలిపారు. అయితే,ఏప్రిల్ 1 వరకు అర్హత ఉన్న యువత ఓటు నమోదు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో డీపీఆర్‌వో సీతారాం నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

రాజీమార్గంతోనే ఇరువర్గాలకు సత్వర న్యాయం

● లోక్ అదాలత్ చైర్మన్ కుష

అలంపూర్, మార్చి 16: రెండువర్గాల మధ్య, ఇద్దరు వ్యక్తుల మధ్య తలెత్తిన తగాదాల్లో రాజీమార్గంతోనే సత్వర న్యాయం అందుతుందని జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ కుష, సీనియర్ జడ్జి, లోక్ అదాలత్ సెక్రటరి గంట కవిత అన్నారు. శనివారం అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జిలు మాట్లాడారు. వ్యక్తుల మధ్య తగాదాలు తలెత్తినప్పుడు ఇరువురు రాజీపడడంతో ఇద్దరూ గెలిచినట్లైనన్నారు. తల్లీకొడుకు, తండ్రి కొడుకు, భూతగాదాలకు సంబంధించి ఇద్దరు వ్యక్తులు కేసుల్లో రాజీపడ్డారు. మొత్తం 1,647 కేసులు లోక్ అదాలత్‌లో పరిష్కారమైనట్లు పేర్కొన్నారు. ఇందుకు అపరాద రుసుం కింద రూ.6, 40,990 కోర్టు ఖాతాలో జమ చేయబడ్డాయని లోక్ అదాలత్ ఇన్‌చార్జి సాయితేజ పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్‌రాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

అలంపూర్ కోర్టులో మాట్లాడుతున్నజ డ్జి కవిత

లోక్ అదాలత్ విజయవంతం

వనపర్తి టౌన్, మార్చి 16 : జిల్లా కేంద్రంలోని కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతమైంది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన లోక్ అదాలత్‌కు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.ఆర్ సునీత హాజరై పలు కేసులను పరిష్కరించారు. జాతీయ లోక్ అదాలత్‌లో భరణం, విద్యుత్‌కు సంబంధించిన, ప్రమాదబీమా, సివిల్, క్రిమినల్ , డ్రంకెన్ డ్రైవ్ కేసులు మొత్తం 2,710 కేసులను పరిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజిని, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి బి.రవికుమార్, అదనపు జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి శ్రీలత, జానకీ, లోక్ అదాలత్ సభ్యులు , న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

కవిత అరెస్ట్ బీజేపీ, కాంగ్రెస్‌ల కుట్ర

● బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు పల్లయ్య

అయిజ, మార్చి 16: ఎమ్మెల్సీ కవితను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుట్రలు చేసి, అక్రమంగా అరెస్టు చేశారని బీఆర్ఎస్వీ జిల్లా నాయకులు పల్లయ్య ఆరోపించారు. పీఎం నరేంద్ర మోదీ ఈడీ, సీబీఐలను జేబుదొంగలుగా మార్చుకుని బీఆర్ఎస్‌ను బలహీన పర్చాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయించారన్నారు. శనివారం అయిజ పట్టణంలోని టీచర్స్ కాలనీలో విలేకరులతో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తెలంగాణ ప్రజల నుంచి వస్తున్న ఆదరణను ఓర్వలేని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి కుట్రలు చేశాయన్నారు. ఆడబిడ్డ అని చూడకుండా ముందస్తు సమాచారం లేకుండా ఒక తీవ్రవాది, దేశద్రోహిని అరెస్టు చేసినట్లు ఒక ప్రజాప్రతినిధిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్యంలో ఇది చీకటి రోజన్నారు. భారతదేశంలో స్త్రీలకు ఇచ్చే గౌరవం ఇదేనా అని మోదీని ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యం అని నియంత పాలన కాదన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు ఉద్యమాలు చేపట్టి, ప్రజా క్షేత్రంలో తెల్చుకుంటామన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా కేసులు నమోదు చేయడం బీజేపీకి పరిపాటిగా మారిందన్నారు. బీజేపీలో చేరితే కేసులు మాయమవుతాయన్నారు. సీబీఐ, ఈడీ కేసులు ఉన్న ఎంతో మంది కరుడుగట్టిన నేరస్తులను ఎందరినో విడిచిపెట్టిందన్నారు. ఎన్నో కేసులున్న వారు మోదీ ప్రభుత్వంలో మంత్రులు, ఎంపీలుగా ఉన్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సమావేశంలో నాయకులు ఉరుకుందు, మైబు, పర మేశ్‌గౌడ్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్నబీఆ ర్ఎస్వీజి ల్లా నాయకుడుప ల్లయ్య

దైవభక్తిని అలవర్చుకోవాలి